క్లుప్తంగా

ఘన నివాళి



ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న కమిషనర్ నాగేశ్వర్, అధికారులు

మీర్‌పేట్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మీర్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ దుర్గా దీప్‌లాల్ మాట్లాడారు. అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించడం గొప్ప విషయమన్నారు. అమరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాలకు సహకరించిన మేయర్, డిప్యూటీ మేయర్, అధికారులు, కార్పొరేటర్లను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

దశల వారీగా వార్డు అభివృద్ధి: కౌన్సిలర్ సుమన్



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ సుమన్

తుక్కుగూడ: దశల వారీగా వార్డును అభివృద్ధి చేస్తామని కౌన్సిలర్ సుమన్ పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని సర్దార్ నగర్ గ్రామ 11వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సబితారెడ్డి నాయకత్వంలో వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించడంతోపాటు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ ట్రస్టీ చైర్మన్ రత్నం, బీఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, రాజు, ప్రభుగౌడ్, నర్సింగ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి


బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శివకుమార్



మాట్లాడుతున్న శివకుమార్

తుక్కుగూడ: గర్భిణుల, బాలింతలు, చిన్నారులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్ వై శివకుమార్ సూచించారు. గురువారం రావిర్యాల వార్డు కార్యాలయంలో యూడబ్ల్యూహెచ్ ఆధ్వర్యంలో పోషకాహార దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్య పనులు, వ్యాయామం చేయడంతో పాటు, పాలు, తృణధాన్యాలు, మాసాన్ని ఆహారంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యూడబ్ల్యూహెచ్ సభ్యులు అయిష్ బేగం, దివ్య, పావని, విజయ, కవిత, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాగం ప్రారంభం



యాగానికి హాజరైన శ్రీ విద్యారణ్య భారతీ, దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు

తుక్కుగూడ: విశ్వ కల్యాణం, లోక సంక్షేమం కోసం మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ గ్రామంలో చతురాయతన శత చండీ సహిత శ్రీ రాజ శ్యామలా మహాయాగాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితులు గణపతి పూజ, యాగ సంకల్పం, జగద్గురువుల వందనం అఖండ జ్యోతి తదితర కార్యక్రమాలను ప్రారంభించారు. మొదటి రోజు పూజలకు బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, శ్రీ జగద్గురువులు హంపి విరూపాక్ష విద్యారణ్య మహా పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీలు హాజరయ్యారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు ఇలా.. టమోటా రూ.39, వంకాయ 28, బెండ 40, పచ్చిమిర్చి 95, కాకర 45, బీర 45, కాలిఫ్లవర్ 23, క్యాబేజీ 13, కారెట్ 45, దొండ 28, ఆలు 21, ఉల్లి 18, గోకర 45, దోస 15, సొర 11, పొట్ల 18, అరటి 10, చిక్కుడు 75, అర్వి 35, మునగ 35, చిలగడదుంప 35, బీట్‌రూట్ 25, కీర 25, ఫ్రెంచ్ బీన్స్ 75, క్యాప్సికమ్ 55.

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ



బడంగ్‌పేట: అమరవీరుడికి నివాళులర్పిస్తున్న మేయర్ పారిజాత



కందుకూరులో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద..

తుక్కుగూడ: ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పలువురు ప్రాణత్యాగం చేశారని వారి త్యాగ ఫలితమే ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ అని మున్సిపల్ చైర్మన్ కే మధుమోహన్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో ఉద్యమంలో అమరులైన వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు శివకుమార్, రవినాయక్, సుమన్, నాయకులు శ్రీకాంత్, సుధాకర్, రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరులకు ఘన నివాళి

కందుకూరు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అమరుల త్యాగాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతిపాండు, ఎంపీడీఓ వెంకట్రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, సర్పంచులు కాకి ఇందిర, నాయకులు పాండు, ఆనంద్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో..

ఘన నివాళి

బడంగ్‌పేట్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బడంగ్‌పేట కార్పొరేషన్‌లో గురువారం అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ చిగురింత పారిజాత, కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రం కోసం అమరులు చేసిన త్యాగాలు మరచిపోలేమన్నారు. వారి త్యాగాల ఫలితమే తెలంగాణ అని కొనియాడారు. కార్యక్రమంలో డీఈఈ జ్యోతి, మేనేజర్ నాగేష్, ఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి, శానిటేషన్ ఆఫీసర్ యాదగిరి, కార్పొరేటర్లు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, సంతోషి, సుదర్శన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సరూర్‌నగర్‌లో..

హుడాకాంప్లెక్స్: తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వీరులను స్మరిస్తూ గురువారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ జయశ్రీ ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సరూర్ నగర్, ఎల్‌బీనగర్, హయత్ నగర్ సర్కిళ్ల ఉప కమిషనర్లు హరికృష్ణయ్య, సురేందర్‌రెడ్డి, మారుతీ దివాకర్, డీఎస్‌డీఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ అవినాష్, ఆర్ఐ యాదగిరి, డిప్యూటీ డీఈ నీలిమ, పద్మ, మాణిక్ రాజ్, జూనియర్ అసిస్టెంట్ రమేష్, స్టేడియం సిబ్బంది, కోచ్‌లు, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల త్యాగాలకు విలువ కట్టలేం

ఎంపీపీ రఘుమారెడ్డి

మహేశ్వరం: తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసిన వారిని ఎప్పటికీ మరువరాదని ఎంపీపీ రఘుమారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా యూనివర్సిటీ గేటు వద్ద ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మార్పణ చేసుకున్న సిరిపురం యాదయ్య మహేశ్వరం వాసి కావడం గర్వంగా ఉందన్నారు. అమరుల త్యాగాలకు విలువ కట్టలేమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సునీతా నాయక్, ఎంపీడీఓ నర్సింహ, ఎంపీటీసీ సుదర్శన్, ఎంపీఓ సత్యనారాయణ, సువర్ణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అంద్యా నాయక్, రాయప్ప, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం: యాదయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రఘుమారెడ్డి

ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత

- నాదర్‌గుల్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం

బడంగ్‌పేట్: తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఎందుకోసం చేసుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు నాదర్‌గుల్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ పారిజాత మాట్లాడారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ ఏం మొఖం పెట్టుకుని కోట్లు ఖర్చు పెట్టి దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారో చెప్పాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల గ్రూపు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దశాబ్ది ఉత్సవాల కారణంగా 21 రోజుల పాటు అధికార యంత్రాంగాన్ని పాలనకు దూరంగా చేశారని మండిపడ్డారు. ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను గద్దె దింపాలన్నారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. అమలుకాని హామీలతో జనాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు హన్మంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బాబు, కార్పొరేటర్లు సంతోషి, సుదర్శన్‌రెడ్డి, ప్రభాకర్, బాలునాయక్, జైహింద్, రాఘవేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డితదితరులు పాల్గొన్నారు.

'దశాబ్ది' పేరిట ప్రజాధనం దుర్వినియోగం

మహేశ్వరం: తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు విరుద్ధంగా సీఎం కేసీఆర్ పని చేస్తూ రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని పీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. అధిష్టానం పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ స్వార్థం కోసం అమరుల త్యాగాలను కేసీఆర్ వాడుకున్నారన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఒక్క హామీనైనా పూర్తిగా అమలు చేశారా అని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేశాయని ఆరోపించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు పది డిమాండ్లతో కూలిని వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు రవికుమార్, పీసీసీ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, కందుకూరు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జంగారెడ్డి, పీసీసీ మాజీ కార్యదర్శి జానకిరామ్, మహేశ్వరం, కందుకూరు మండలాలు, మీర్‌పేట్, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు ఈశ్వర్ ముదిరాజ్, సబావత్ కృష్ణా నాయక్, సామిరెడ్డి గోపాల్‌రెడ్డి, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

మురుగు.. పరుగు

- కొత్తపేట చౌరస్తాలో ఏరులై పారుతున్న మురుగునీరు
- పట్టించుకోని అధికారులు



సరూర్‌నగర్ శ్రీత్రివేణి స్కూలు ముందు ప్రవహిస్తున్న మురుగు

హుడాకాంప్లెక్స్: ఒక వైపు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు.. మరో వైపు స్వచ్ఛ భారత్, స్వచ్ఛ హైదరాబాద్ అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో అధికారులు తమ నిర్లక్ష్యం వల్ల స్వచ్ఛతకు తూట్లు పొడుస్తున్నారు. వ్యర్థాలు, మురుగు పారుతుండడంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. ఫలితంగా కాలనీ వాసులు, వాహనదారులు, పాదచారులు వ్యాధుల బారిన పడుతున్నారు. సరూర్నగర్ డివిజన్ పరిధి విజయవాడ ప్రధాన రహదారి కొత్తపేట చౌరస్తా సమీపంలోని చెన్నై షాపింగ్ మాల్ ముందు మ్యాన్‌హోళ్లు పొంగి ప్రవహిస్తున్నాయి. సీఎం రోడ్డులోని శ్రీ త్రివేణి పాఠశాల ముందు, శ్రీనివాస కాలనీ ప్రధాన రహదారుల్లో మురుగు నీరు మూసి నదిలా ప్రవహిస్తోంది. జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదు. భూగర్భ డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిందని, మ్యాన్‌హోల్ పొంగి పొర్లుతూ రహదారులు మురుగుమయంగా మారుతున్నాయని ఆయా కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాణిజ్య సముదాయాల ముందు మురుగు నిలిచి దుర్గంధం వస్తోందని, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు మున్సిపల్ అధికారులకు, జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి మురుగు సమస్యలను పరిష్కరించాలని ఆయా కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

“బస్‌షెల్టర్‌లో కూర్చోలేక పోతున్నాం



పట్టణంలోని చెన్నై షాపింగ్ మాల్ వద్దకు సిటీ బస్సు ఎక్కడానికి వచ్చా. మురుగు నీటి వాసనకు బస్‌షెల్టర్‌లో కూర్చోలేక పోయా. దుర్గంధంతో భరించలేని తలనొప్పి వస్తోంది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలి.

– యామిని, సరూర్ నగర్ డివిజన్

అధికారుల నిర్లక్ష్యం



సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రోడ్లపై మురుగు ప్రవహిస్తే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలి. మురుగు నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలి. వర్షాకాలం వస్తే నగరంలో పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది.

– చంద్రశేఖర్, సరూర్ నగర్ డివిజన్

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ మండల కన్వీనర్ బాల్‌రాజు



సమస్యల పరిష్కారంపై చర్చిస్తున్న వీఓఏలు

కందుకూరు: వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బీ బాల్‌రాజు, వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు సరస్వతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వారు మండల కేంద్రంలో వీఓఏలతో సమావేశమై మాట్లాడారు. 44 రోజుల పాటు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తే పంచాయతీరాజ్ శాఖా మంత్రి దయాకర్‌రావు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ముగిసిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. దాన్ని నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో మళ్లీ ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఓఏల నాయకులు శారద, పద్మ, రజని, రమ్య, మంజుల, సంగీత, పావని, సంతోష, రజిత, హైమ, సౌమ్య, గీత, బాలమణి, రాధ, పావని, సురేష్, రాంచంద్రారెడ్డి, ఉమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ తొమ్మిదేళ్ల పాలన స్వర్ణయుగం



దెబ్బడగూడలో గడప గడపకూ కార్యక్రమంలో బీజేపీ నాయకులు

పార్టీ అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి

కందుకూరు: కేంద్రంలో బీజేపీ తొమ్మిదేళ్ల పాలన స్వర్ణయుగం లాంటిదని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఎ దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని దెబ్బడగూడలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గడప గడపకూ బీజేపీ పేరుతో పర్యటించి కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వచ్చేలా అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీ, బీజేపీ నాయకులు మల్లారెడ్డి, కె.జంగారెడ్డి, ఎస్.భూమిరెడ్డి, కె.సుధాకర్‌రెడ్డి, డి.శ్రీరాములు, అశోక్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, అరవింద్, రమేష్, మహేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీది అవినీతి లేని పాలన

పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీరాములు

బడంగ్‌పేట్: ప్రధాని మోదీ దేశ ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అవినీతి లేని పాలనను అందిస్తున్నారని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు తెలిపారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ నుంచి అందెల మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేసీఆర్ దుర్మార్గపు ఆలోచనలను ఎండగట్టారు. చెరువులు, కుంటలు కబ్జా చేసిన వారు తప్ప మంత్రి సబితారెడ్డి వెంట ఎవరూ లేరని విమర్శించారు. గుర్రంగూడలో ఆర్టీసి డిపో, నాదర్‌గుల్‌లో చెరువుల సుందరీకరణ పనులు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ సునిత, కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న శ్రీరాములు

రాష్ట్రంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే

బడంగ్‌పేట్: రాబోయే ఎన్నికల్లో తెలంగాణను డబుల్ ఇంజన్ సర్కారు ఏలబోతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి అన్నారు. గురువారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి, గడపగడపకు వెళ్లి తొమ్మిదేళ్ల మోదీ పాలనలో చేపట్టిన ప్రజా సంక్షేమంపై కరపత్రాలు పంచుతూ వివరించారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, దేశాభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు. 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని ప్రధాని మోదీ తొమ్మిదేళ్లలో సాధించారని అన్నారు. అందుకే రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలన్నారు. అప్పుడే తెలంగాణ ప్రజలకు కేసీఆర్ నుంచి విముక్తి లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్, శేఖర్‌రెడ్డి, రవికుమార్, మహేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, చారి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



బాలాపూర్‌లో ప్రచారం చేస్తున్న శంకర్‌రెడ్డి

కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు పెట్టాలి



ఫ్లై ఓవర్ కూలిన ప్రదేశంలో వివరాలు తెలుసుకుంటున్న, ప్రభాకర్‌రెడ్డి, సామ రంగారెడ్డి

హస్తినాపురం: ఫ్లై ఓవర్ కూలడానికి కారణమైన కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సాగర్‌రింగ్‌రోడ్డులో రెండు పిల్లర్ల మధ్య చేస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణం కూలి పది మంది వరకు గాయపడిన ప్రదేశాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. కాంట్రాక్టర్ 30 శాతం వరకు కమీషన్ ఇస్తూ ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం మూలంగానే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించి కాంట్రాక్టర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, నర్సింహయాదవ్, జైపాల్‌రెడ్డి, ప్రవీణ్, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యత లోపమే..

నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోవడంతోనే కూలిపోయిందని అందుకు కారణమైన కాంట్రాక్టర్‌ను అరెస్ట్ చేయాలని రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సాగర్ రింగ్‌రోడ్డులో జరిగిన ఘటనా ప్రదేశాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి భూ కబ్జాలపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధి పనులపై పెట్టకపోవడంతోనే ఈ ఘటన చోటు చేసుకుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగా మధుసూదన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీన్‌రెడ్డి, బద్దం ప్రేమమహేశ్వర్‌రెడ్డి, ఆకుల శ్రీవాణి పాల్గొన్నారు.